


# కరపత్రం

SINCE 2014

శనివారం మే 03 2025 సంపుటి :0 సంచిక :201 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు,

## అందుకే ఒకసారి ఆలోచించండి- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి






తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రిక్వెస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అందుకే సమ్మెపై ఒకసారి ఆలోచన చేయాలని కార్మికులను కోరారు రేవంత్ రెడ్డి. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని చెప్పారు. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందని తేల్చి చెప్పారు.

"గత పదేళ్లలో ఎంతో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. పదేళ్లు ఏమీ చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు అ ం డ ˊ గా ఉంటా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెకు దిగాలను ఆర్టీసీ కార్మికులు నిర్ణయించుకున్నారు. మే 7 నుంచి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ తీర్మానించింది. సమ్మెకి సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు జేఏసీ పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జేఏసీ డిమాండ్ చేసింది.



## 'నా పక్కన శశి థరూర్.. వాళ్లకు నిద్రపట్టదేమో': మోదీ వ్యంగ్యాస్త్రాలు

- రూ.8,900 కోట్ల వ్యయంతో నిర్మించిన విళించం సీపోర్టును ప్రధాని ప్రారంభించారు.
- ఈ కార్యక్రమంలో తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ పాల్గొన్నారు.
- శశిథరూర్ కార్యక్రమంలో పాల్గొనడంపై ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.
- "ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది" అని మోదీ పరోక్షంగా కాంగ్రెస్‌ను చమత్కరించారు.
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తదితరులు పాల్గొన్నారు.
- ఈ సీపోర్ట్‌తో కేరళలో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని మోదీ అన్నారు.
- అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌లో భారత పాత్రను గణనీయంగా మారుస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

2 లో

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు




- తెలంగాణను భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.

2 లో

## మధ్యాహ్నం హై టెంపరేచర్లు.. సాయంత్రం వర్షాలు..

### తెలంగాణలో మూడు రోజులు ఇదే పరిస్థితి



2 లో

# గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కృషి ఫలితమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి ప్రామాణికంగా స్పష్టమైన లెక్కల్ని వెల్లడించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరెన్ని మాట్లాడినా... కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణన, కులగణన చేపడుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. చౌకబారు విమర్శలు చేసేవారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ విజయశాంతి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వీహెచ్, మధుయాష్కి తదితరులు ఉన్నారు.

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

### మాపై విమర్శలు చేస్తే సహించం
### విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం
### తెలంగాణ ముమ్మాటికే రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య



2 లో

## గొర్రెల పంపిణీ కుంభకోణం.. దర్యాప్తులో కీలక పరిణామం



2 లో



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల

## ప్రధాని మోదీకి మనఃపూర్వక స్వాగతం..
## కేంద్రం సాయం మరువలేనిది: సీఎం చంద్రబాబు

పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మనఃపూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని.. సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం

అమరావతి: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి::



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి మే 02:** కరపత్రం ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.

రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు.

మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.

ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాంలో గ్రీన్ మొబిలిటీ ఎలెక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ ను పరిశీలించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్.



**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

వియత్నంలోని డానాంగ్‌లో ఐదు రోజుల పాటు జరుగుతున్న అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా.రెండో రోజు శిక్షణా కార్యక్రమంలో సస్టైనబుల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ హౌసింగ్ అండ్ ఇన్క్లూసివ్ అండ్ గ్రీన్ బిల్డింగ్ ఫర్ అర్బన్ ప్లానింగ్‌ద అనే అంశంపై జరిగిన చర్చలో 13 దేశాల నుంచి ప్రతి నిధులు హాజరయ్యారు.ఈ శిక్షణా సదస్సుకు భారత్ నుంచి ప్రతి నిధులుగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, బూసా అనులేఖ హాజరయ్యారు.అనంతరం గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా ఎలెక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ ను ప్రతినిధుల బృందం పరిశీలించింది.2050 నాటికి గ్రీన్ మొబిలిటీ పూర్తి స్థాయిలో పెరగనున్న నేపథ్యంలో అంతర్జాతీయ ప్రతినిధుల బృందంకు శిక్షణా కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు.

## కుల గణన పై తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు



**- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

అసెంబ్లీ లో జరిగిన చర్చలో బీజేపీ.. సీపీఐ..brs కూడ పాల్గొన్నాయని . క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళింది.. కిషన్ రెడ్డి కి విషయం తెలుసుకోవాలన్నారు ఇంటి ఇంటికి అధికారులు వెళ్లి సర్వే చేశారాన్నారు కుల గణన పై కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా..? రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండిలి100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారు అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణ లో లేరు అనుకుంట అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదన్నారు

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళు న్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు-న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఊరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండిచినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## 'నా పక్కన శశి థరూర్.. వాళ్లకు నిద్రపట్టదేమో': మోదీ వ్యంగ్యాస్త్రాలు

మొదటిపేజీ తరువాయి

తిరువనంతపురం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.

"ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది" అని మోదీ పరోక్షంగా కాంగ్రెస్ ను చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. "దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించా" అని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది.

ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ సీపోర్ట్‌తో కేరళలో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు. అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌లో భారత పాత్రను గణనీయంగా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జహీరాబాద్: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

"సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుంది" హరీశ్ రావు తెలిపారు.

## గొర్రెల పంపిణీ కుంభకోణం.. దర్యాప్తులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి

గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం రాత్రి కోకాపేట్‌లోని మూవీటవర్‌లో కాంట్రాక్టర్ మొయినుద్దీన్ భార్య నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.

హైదరాబాద్: గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం రాత్రి కోకాపేట్‌లోని మూవీటవర్‌లో కాంట్రాక్టర్ మొయినుద్దీన్ భార్య నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అతడి ఖాతా నుంచి భార్య ఖాతాకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. ఏసీబీ సోదాలను తొలుత మొయినుద్దీన్ భార్య అడ్డుకుంది. సెర్చ్ వారెంట్ చూపించి అధికారులు శుక్రవారం తెల్లవారుజాము 2.30 గంటల వరకు తనిఖీలు చేశారు. 2 కార్లను సీజ్ చేసి కార్యాలయానికి తరలించారు.

గొర్రెల పంపిణీలో సుమారు రూ.700 కోట్ల మేర నిధులు పక్కదారి పట్టినట్లు ఏసీబీ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే 10 మంది వరకు పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటు అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓఎస్డీగా పనిచేసిన కల్యాణ్‌ను సైతం ఏసీబీ అరెస్ట్ చేసింది. అయితే కేసు నమోదు కాగానే మొయినుద్దీన్‌తో పాటు ఆయన తనయుడు ఇక్రమ్, మరో కీలక నిందితుడు విదేశాలకు పారిపోయారు. దీంతో వారిపై అప్పట్లోనే ఏసీబీ లుక్‌అవుట్ సర్క్యులర్ (ఎల్‌వోసీ) జారీ చేసింది. తాజాగా కొంత సమాచారం లభించిన నేపథ్యంలోనే మొయినుద్దీన్ భార్య నివాసంలో సోదాలు చేసినట్లు తెలుస్తోంది.

## మధ్యాహ్నం హై టెంపరేచర్లు.. సాయంత్రం వర్షాలు..

మొదటిపేజీ తరువాయి

మధ్యాహ్నం హై టెంపరేచర్లు..సాయంత్రం వర్షాలు..తెలంగాణలో మూడు రోజులు ఇదే పరిస్థితి

తెలంగాణలో రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వానలు కురుస్తాయి..గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షంపడే ఛాన్స్ ఉందని అంచనావేసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, జనగాం, సూర్యాపేట, ములుగు, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వానలు పడతాయని రెయిన్ అలెర్ట్ జారీ చేసింది. ఇక హైదరాబాద్ సిటీ విషయానికివస్తే మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

రేపటినుంచి (శనివారం) మూడు రోజుల పాటు టెంపరేచర్లు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. పగటిపూట ఎండలు, సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలకుఎక్కువగా ఛాన్స్ ఉందని అంచనా వేస్తుంది. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో 40నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

ఈ ఏడాది సమ్మర్ సీజన్ లో వాతావరణం మునుపటి కంటే భిన్నంగా ఉంది. ఎండలు, వానలు ఒకేసారి సంభవిస్తున్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో డిఫరెంట్ వెదర్ ఉంది. మధ్యాహ్నం భగ్గుమంటున్న ఎండలు, సాయంత్రం నుంచి వానలతో ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## 'అమరావతి'కి సహకరిస్తాం.. ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు: మోదీ

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

అమరావతి: అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ వీశీఎఱ%) అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

### చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు..

"టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.




### పవన్ జీ.. ఇది మనమే చేయాలి..

"ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నా" అన్నారు.

"ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

### కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం"

"వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు,

# స్త్రీల రక్త హీనత మన జాతి భవిష్యత్తు హీనత

**– రక్తహీనత ఉన్న గర్భిణులకు జన్మించే పిల్లలకు గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువని కొత్త అధ్యయనంలో తేలింది**

సిటీ డెస్క్, కరపత్రం

ఈ అధ్యయనంలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు 16,500 మంది తల్లుల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు. బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ కేటాయించిన నిధులతో ఈ అధ్యయనం జరిగింది.గర్భం దాల్చిన మొదటి వంద రోజుల్లోనే తల్లికి రక్తహీనత ఉంటే శిశువు పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల బారిన పడే ప్రమాదం సాధారణం కంటే 47శాతం ఎక్కువగా ఉందని తేలింది.

**– ప్రతి ముగ్గురిలో ఒక గర్భిణికి రక్తహీనత**

ఐరన్ లోపం వల్ల ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారని అంచనా. యూకేలో దాదాపు నాలుగో వంతు గర్భిణులది ఇదే పరిస్థితి.ఎర్ర రక్త కణాల సంఖ్య లేదా ఎర్ర రక్త కణాలలో హిమోగ్లోబిన్ పరిమాణం సాధారణం కంటే తక్కువగా ఉంటే రక్తహీనత అంటారని యూకే నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్) తెలిపింది.ప్రసవ సమయం దగ్గరపడే కొద్దీ తీవ్రమైన రక్తహీనత వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి. శిశువు తక్కువ బరువుతో పుట్టడం, నెలలు నిండకముందే జన్మించడం వంటివాటికి ఇది దారితీస్తుందని అధ్యయనంలో తేలింది.గర్భందాల్చిన మొదటి రోజుల్లో రక్తహీనత ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై చాలా తక్కువ సమాచారమే అందుబాటులో ఉంది.

**– ఐరన్ సప్లిమెంట్లతో చెక్**

"పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల ప్రమాదం అనేక కారణాల వల్ల పెరుగుతుందని మనకు ఇప్పటికే తెలుసు. ఈ అధ్యయనంలో తేలిన విషయాలతో రక్తహీనత ప్రభావాన్ని మరింత మెరుగ్గా అర్థంచుకోవచ్చు. అందుకు అనుగుణంగా చికిత్స అందించవచ్చు" అని అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ డంకన్ స్పారో అన్నారు.గర్భధాల్చిన తొలినాళ్లలో రక్తహీనత ఉండడం చాలా ప్రమాదకరమన్న విషయం తెలియడం చికిత్సపరంగా అతిపెద్ద మార్పుకు దారితీయొచ్చని స్పారో అన్నారు."చాలా మందిలో రక్తహీనతకు ప్రధాన కారణం ఐరన్ లోపం"పిల్లలను కనాలని అనుకుంటున్నప్పుడు, గర్భం దాల్చినప్పుడు మహిళలకు ఐరన్ సప్లమెంట్లు ఇవ్వడం వల్ల పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల బారిన పడకుండా నవజాత శిశువులను రక్షించడానికి అవకాశం ఏర్పడుతుంది" అని కొంపల్లి లోని అవనీ ఉమెన్స్ హాస్పిటల్ ప్రసూతి శాస్త్ర మరియు స్త్రీలు పిల్లల వ్యాధుల నిపుణురాలు డాక్టర్ హేమా రెడ్డి గారన్నారు.

**– శిశువుల్లో పెరుగుతున్న గుండె జబ్బుల కేసులు**

నవజాత శిశువులకు గుండెజబ్బులు పుట్టుకతో వచ్చే లోపాలుగా ఉంటున్నాయి. యూకేలో రోజుకు సగటున 13మంది శిశువుల్లో గుండె సంబంధిత సమస్యలు గుర్తిస్తున్నారు. శిశువుల మరణాలకు ఇది ప్రధాన కారణం.గర్భధారణ సమయంలో ఐరన్ లోపం వల్ల కలిగే రక్తహీనతకు, పుట్టుకతో వచ్చే గుండె జబ్బులకు మధ్య సంబంధం ఉన్నట్టు గతంలో ఎలుకలపై చేసిన పరిశోధనల్లో కనుగొన్నారు. ఇప్పుడు మనుషుల్లో దీనిన్ని నిర్ధారించే ప్రయత్నంలో ఉన్నారు.భవిష్యత్తులో పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల కేసులను తగ్గించడానికి ఐరెన్ సప్లిమెంట్లను ప్రయోగాత్మకంగా ఉపయోగించేందుకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.




**– నేటి బాలలే రేపటి పౌరులు మాత్రమే కాదు .. రేపటి దేశ భవిష్యత్తు కూడా**

**– ఆరోగ్యకరమైన శిశువులకు జన్మ ఇవ్వడం మన బాధ్యత అని డాక్టర్ హేమా రెడ్డి గారు అన్నారు.**

## రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కు కోరుట్ల బార్ అసోసియేషన్ సన్మానం



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**శుక్రవారం, మే 02 :**
ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీ కుంచ సునీల్ గౌడ్ గారు తన పర్యటనలో బాగంగా కోరుట్ల బార్ అసోసియేషన్‌ను సందర్శించారు.
ఈ సందర్భంగా కోరుట్ల న్యాయవాదుల బార్ అసోసియేషన్ సునీల్ గౌడ్ గారిని సగౌరవంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీ సునీల్ గౌడ్ గారు బార్ అసోసియేషన్ సభ్యులతో ముచ్చటిస్తూ, న్యాయవాదుల హక్కుల రక్షణ కోసం ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంలో తమ కృషిని వివరించారు.అలాగే న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ అమలు చేస్తున్న వివిధ పథకాలు, ఉపకారాల గురించి సవివరంగా తెలిపారు.తర్వాత ఆయనను బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గోనే సదానంద్ నేత, లేడీ రిప్రెసెంటేటివ్ శ్రీమతి అంబల్ల నాగ నిర్మల, స్పోర్ట్స్ & కల్చరల్ సెక్రటరీలు ఫసియుద్దిన్, సుతారి నవీన్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రాసభక్తుల రాజశేఖర్ తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలి

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ గోదావరిఖని బస్ స్టాండ్‌లో ఓ క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్మెట్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 30 బుధవారం గోదావరిఖని బస్ స్టాండ్‌లో చోటుచేసుకున్న ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని, అందులో ఓ క్రైస్తవ వ్యక్తి మతపరమైన కరపత్రాలు పంచుతున్నాడన్న కారణంతో, కొంత మంది మతోన్మాదులు అతనిని బలవంతంగా బస్టాండ్‌లో మోకాళ్ళ మీద కూర్చొబెట్టి, ముక్కు భూమికి రాయించి, బూతులు మాట్లాడుతూ అవమానకరంగా వ్యవహరించారని, అంతేకాక, బలవంతంగా మతమార్పిడి చేయించారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్యని అన్నారు. ఈ చర్యను గోదావరిఖని క్రైస్తవ సమాజం తరపున తీవ్రంగా ఖండిరచారు. ఈ ఘటన క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని, భారత రాజ్యాంగం ప్రతి ఒక్క పౌరునికి మత స్వేచ్ఛను ఇచ్చిందని, ప్రతి ఒక్కరికి తన విశ్వాసాన్ని ప్రకటించుకునే హక్కు ఉందని, అయినప్పటికీ కొంత మంది వ్యక్తులు స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మతం పేరుతో భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం గమనార్హమని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, ఈ చర్యకు మద్దతుగా వ్యవహరించిన బస్ స్టాండ్ సెక్యూరిటిని తక్షణం సస్పెండ్ చేసి, దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గోదావరిఖని ప్రాంతంలో మత సామరస్యం నిలుపుకునే విధంగా, ఇలాంటి చర్యలు మరల జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.


# దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్

**– మంచి మనుషులే మంచి కుటుంబాలను,మంచి కుటుంబాలే మంచి దేశాన్ని నిర్మిస్తాయి**

**– మర్రి శంకరయ్య, హైద్రాబాద్**

కానీ మెల్ల మెల్లగా కుటుంబ వ్యవస్థ నిర్వీర్యమవుతున్నది. కుటుంబ వ్యవస్థ ఇక నిలువబడదు త్వరలోనే కూలిపోతుందని అధ్యయనాలు చెపుతున్నాయ్ని మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిన కలి కాలమిది. ధనం మూలం ఇదం జగత్ అనే సూక్తిని తప్పుగా ఆచరిస్తున్న లోకం, డబ్బు చుట్టూ తిరుగుతున్నది. డబ్బు తప్ప ఇంకేదీ ముఖ్యం కాదు అనే దుర్నీతి రాజ్యమేలుతున్నది.వ్యక్తి కంటే సమాజం ముఖ్యం..ఆ సమాజానికి కుటుంబం ఆలంబన. ఆ ఆదర్శం పలుచనవుతున్నది.అందుకు గల కారణాలు వెతుక్కునే దుర్దశ ఇప్పుడు అనుభవిస్తున్నాము.విజ్ఞులు చెబుతున్న ప్రకారం.కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నానికి ఈ క్రింది కారణాలు చెబుతున్నారు సామాజిక పండితులు.

1. అతి తెలివి, గర్వము, డబ్బులు ఉన్నాయనే అహంకారం.
2. చిన్న తప్పులను కూడా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం.
3. పిల్లలు, పెద్దలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడుకోలేకపోవడం.
4. ఎక్కువ సమయం TV, ఫోన్లు, ఇతర net program లలో మునిగిపోవడం. ఎక్కడో ఉన్న సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో, ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ, ఇంట్లో అమ్మ నాన్న ఏం తిన్నారో వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియదు.
5. చిన్న విషయాలకు అలిగి, స్వంత వారితో కూడా దూరంగా ఉండటం.
6. ఎవరో ఒకరి నోటి దురుసుతనం, కోపం వల్ల కుటుంబం అంతా చెదిరిపోవడం.




7. ఆర్థిక విషయాలలో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం
8. భార్యాభర్తలు, తలితండ్రులు తరుచు గొడవలు పడుతుండడంతో పిల్లలకు పెళ్లి అంటే భయం కలుగుతున్నది. ఈ తరం లో కొందరు పెళ్లి వద్దనుకునే స్థితికి వచ్చేశారు.
9. మనిషికి మరో మనిషంటే గిట్టనితనం... పెత్తనం కోసం పోరాటం. ఒంటరితనం ఇష్టపడుతున్నారు.
10. మధ్యవర్తిత్వం నడిపేవారు లేరు. ఎవరిష్టానికి వారు బతుకున్నారు.మంచి చెప్పినా నచ్చటం లేదు.
11. కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ. అది తెలియక పోవడం మరో కారణం.
12. మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి, మొరటు వ్యవహారం వచ్చేసింది. భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మర్చిపోయారు. "నేను", "నేనే", " నేను చెపితే చేయాలి" అనే ధోరణి ప్రబలిపోయింది.
13. social media లో జరిగిందే నిజం, ఇంటర్నెట్ లో తెలుసుకున్నదే సత్యం అనే భ్రమ.
ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.
14. ఎవరైనా మరణిస్తే ఒక ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇండ్లకు వెళ్లి పలకరించడం లేదు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు.లి
15. ప్రజలంతా ఎవరికి వారే అన్నట్లు, నిర్లిప్తంగా ఉండిపోతున్నారు... ప్రక్కనే గొడవలు అవుతున్నా చూస్తూ వెళుతున్నారు తప్ప, ఆపే ప్రయత్నం చేయని పరిస్థితి.

**ఇవే అనర్థానికి కారణాలు.**

**– ఇదే పరిస్థితి కొనసాగితే, అతి త్వరలో కుటుంబ వ్యవస్థే కాదు, అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయి అనడం అతిశయోక్తి కాదేమో**

ఈ డబ్బు వేట లో మనిషి మాయమవుతున్నాడు, ఏకాకి అవుతున్నాడు. డబ్బు పాత్ర ముగిసిన తర్వాత అనుబంధాల కోసం పరితపించి మనిషి చివరికి బలవంతపు వైరాగ్యం పాలవుతాడు.

జీవించడానికి మనిషికి డబ్బు అవసరం.
అంతకు మించి డబ్బుకు మనిషి జీవితంలో పాత్ర ఉండదు.జె.ఆర్.డి టాటా తన జీవిత కథను ఒక బయోగ్రఫీ గా రాసాడు. "బియాండ్ ద లాస్ట్ బ్లూ మౌంటైన్స్" అనే పుస్తకంలో డబ్బు గురించి ఒక సత్యాన్ని తెలియజేసాడు.మనిషికి డబ్బు తక్షణావసరం. కానీ అవసరానికి మించిన డబ్బు నిరర్థకం అంటాడు ఆ కర్మయోగి టాటా..సంపద సృష్టి కర్తలు ఎందరో చెప్పిన జీవిత సత్యాలను తెలుసుకోవాలి. ఆదర్శంగా తీసుకోవాలి.మన అనుభవంతో పోల్చుకోవాలి.మన జీవితాన్ని పండించుకోవాలి.

**– జీవితానికి డబ్బు అవసరం..డబ్బు జీవితం కాదు**
**– సర్వే జనాః సుఖినోభవంతు**

## కాంగ్రెస్ నాయకుని తండ్రికి పరామర్శ

**– ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కూడా పార్టీ కుటుంబ సభ్యుడే..జువ్వాడి నర్సింగరావు**


భూమరెడ్డిని పరామర్శిస్తున్న జువ్వాడి నర్సింగరావు

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ శ్రీకాంత్ రెడ్డి గారి తండ్రి శ్రీ భూమారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా, శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు ఇబ్రహీంపట్నం లోని వారి స్వగృహంలో శ్రీకాంత్ రెడ్డి తండ్రి ని పరామర్శించారు.త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.నర్సింగ రావు తో పాటు మెట్టు పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ బోరిగాం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాసిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, బండి రాజేష్, గడ్డం శంకర్ రెడ్డి,వెలుముల శ్రీనివాస్, యూత్ నాయకులు ముక్కెర వేణుగోపాల్, యాదవ్, రెబ్బటి రాజశేఖర్,బర్కం మనోజ్ యాదవ్, పవన్, గూడ మంజర్ల రాజు, పిట్ల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఉద్యోగాల గనిగా మారాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే మా లక్ష్యం
- జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు పత్రాల అందజేత
- సింగరేణి ఉజ్వల భవిష్యత్కు శ్రమతో కూడిన అడుగులు పడాలి
- ఇతర రంగాల్లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామకాల్లో వయో పరిమితి పెంపు లబ్ధిదారులకు
- ఉద్యోగ పత్రాల అందజేత కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గని గానే కాక వేల మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. మన ముందు తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసిన వాళ్లం అవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సీఎండీ వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూ ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని, నిబంధనలతో, శ్రమతో కూడిన అడుగులు వేయాలన్నారు.

మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో శుక్రవారం సాయంత్రం ఆయన సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల లబ్ధి పొందిన వారసులకు

ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన ఎదుట దీనిపై తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 సంవత్సరాల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి ఉద్యోగాలు లభించే అదృష్టం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు.

సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని, కనుక సింగరేణి కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ పూర్తి పనిగంటలు పనిచేస్తూ కంపెనీని కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు దీనిని ఒక వారసత్వంగా అందించాలన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

అదే సమయంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినం జూన్ 2వ తేదీన పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షల మందికి ఉపాధి లభించే బృహత్ పథకంగా అమలు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోపరిమితి సడలింపుకు అంగీకరించి, అనేక కుటుంబాల్లో వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ వయో పరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయం అని, దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు.

ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి సహకరిస్తుందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా 5000 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో ఏ బొగ్గు సంస్థల్లో లేని విధంగా సింగరేణిలో వయో పరిమితిని 40 ఏళ్ల కు పెంచడం కూడా ఇక్కడ నే సాధ్యమైంది అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కృషి చేయనివిధంగా భట్టి విక్రమార్క మల్లు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరో ఆరు గనులు.. 20వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి, పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ , జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవిత నాయుడు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరేట్ వైన్ ఓవెన్



మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో శుక్రవారం రోజున సమావేశమైన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరేట్ వైన్ ఓవెన్ మరియు బ్రిటిష్ హై కమిషన్ రాజకీయ, ఆర్థిక సలహాదారు నళిని రఘు రామన్ లు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ అంశాలు, హైడ్రా పని తీరు, మూసి పునర్జీవన పథకమ్ ,కులఘనన కు సంబంధించిన వివరాలు, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు..

## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశం



మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీఅని

అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ కాదు – ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకం.GHMC, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తాయి. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని ఎడ్యుకేషన్, మహిళా సంక్షేమం కూడా కీలకంగా ఉంటాయి. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో సాధారణంగా కనపడుతుంటాయన్నారు నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్ అవసరాలు, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరంఅని జీహెచ్ఎంసీలో కూడా విస్తరణ, జనాభా పెరుగుదల నేపథ్యంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి. దీన్ని బాధ్యతగా తీసుకోవాలి. దిశా సమావేశంలో కేంద్ర నిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారురాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం పూర్తిస్థాయిలో సమాచారాన్ని సమర్పించాలనిహైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయన్నారు హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి బడ్జెట్ కేవలం కొత్త ప్రాంతాలకే కాకుండా, పాతపట్నానికి కూడా సమానంగా కేటాయించాలని ప్రతి డివిజన్‌కు సంబంధించిన అవసరాలను గుర్తించి కేంద్రానికి వివరాలు అందించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసే విషయంలో పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు

డంప్‌యార్డులు పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రపరచడానికి అవసరమైన నిధులను తీసుకురావడానికి స్థానిక అధికార యంత్రాంగం సమగ్ర సమాచారం ఇవ్వాలి. కేంద్ర నిధులను సమర్థవంతంగా ఉపయోగించేలా ప్రణాళికలు రూపొందించాలని

మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించి, సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నాం. ఆ వివరాలు అందితే కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు, రుణాలు లభించేలా సహకరిస్తుందన్నారు

## ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయి మరియు ఆంధ్రప్రదేశ్ వృద్ధిని వేగవంతం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు

అమరావతి అనేది సంప్రదాయం మరియు పురోగతి ఒకదానికొకటి ముడిపడి ఉన్న భూమి: ప్రధానమంత్రి

ఎన్టీఆర్ గారు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను ఊహించారు. మనమందరం కలిసి అమరావతిని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన భారతదేశ వృద్ధి ఇంజిన్‌గా మార్చాలి: ప్రధానమంత్రి

ఆధునీకరించబడుతున్న దేశాలలో భారతదేశం ఇప్పుడు ఒకటి : ప్రధానమంత్రి

మౌలిక సదుపాయాలు వేగంగా ఆధునీకరించబడుతున్న దేశాలలో భారతదేశం ఇప్పుడు ఒకటి: ప్రధానమంత్రి

విక్షిత్ భారత్ నాలుగు స్తంభాలపై నిర్మించబడుతుంది – పేదలు, రైతులు, యువత మరియు మహిళా శక్తి: ప్రధానమంత్రి

నాగాయలంకలో నిర్మించనున్న నవదుర్గ పరీక్షా శ్రేణి మాత దుర్గ లాగానే దేశ రక్షణ శక్తిని బలోపేతం చేస్తుంది, దీనికి నేను దేశ శాస్త్రవేత్తలను మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలను అభినందిస్తున్నాను: ప్రధానమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో రూ. 58,000 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు, శంకుస్థాపన చేశారు మరియు జాతికి అంకితం చేశారు. పవిత్రమైన అమరావతి భూమిపై నిలబడి, తాను కేవలం ఒక నగరాన్ని మాత్రమే కాకుండా ఒక కల నిజమవుతుందని – ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రను చూస్తున్నానని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. “అమరావతి అనేది సంప్రదాయం మరియు పురోగతి కలిసి నడిచే భూమి, దాని బౌద్ధ వారసత్వం యొక్క శాంతి మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే శక్తి రెండింటినీ స్వీకరిస్తుంది” అని ప్రధానమంత్రి



వ్యాఖ్యానించారు. నేడు, ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు జరిగాయని, మరియు ఈ ప్రాజెక్టులు కేవలం కాంక్రీట్ నిర్మాణాల గురించి మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు మరియు భారతదేశం యొక్క అభివృద్ధి దృక్పథానికి బలమైన పునాది అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, భగవాన్ వీరభద్రుడు, భగవాన్ అమరలింగేశ్వరుడు మరియు తిరుపతి బాలాజీలకు ప్రార్థనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ లకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

వేగంగా అభివృద్ధి చెందిన దేశాలు తమ రైల్వే నెట్‌వర్క్‌లకు అపారమైన ప్రాముఖ్యతను ఇస్తున్నాయని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. గత దశాబ్దం భారత రైల్వేలకు పరివర్తన కాలం అని, భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి రికార్డు స్థాయిలో నిధులు కేటాయించిందని ఆయన నొక్కి చెప్పారు. 2009 మరియు 2014 మధ్య, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు కలిపి రైల్వే బడ్జెట్ ?900 కోట్ల కంటే తక్కువగా ఉందని, నేడు, ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే బడ్జెట్ ?9,000 కోట్లకు మించి ఉందని, ఇది పది రెట్లు ఎక్కువ పెరిగిందని ప్రధానమంత్రి ఎత్తి చూపారు. “మెరుగుపరచబడిన రైల్వే బడ్జెట్‌తో, ఆంధ్రప్రదేశ్ 100% రైల్వే విద్యుదీకరణను సాధించింది” అని ప్రధానమంత్రి పేర్కొన్నారు, రాష్ట్రం ఇప్పుడు ఎనిమిది జతల ఆధునిక వందే భారత్ రైళ్లను, ఆంధ్రప్రదేశ్ గుండా వెళ్ళే అమృత్ భారత్ రైలును నడుపుతోందని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలలో, రాష్ట్రవ్యాప్తంగా 750 కి పైగా రైలు ఫ్లైఓవర్లు మరియు అండర్‌పాస్‌లను నిర్మించారని ఆయన హైలైట్ చేశారు. అదనంగా, ఆంధ్రప్రదేశ్‌లోని 70 కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునీకరిస్తున్నామని, ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రివర్గ మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

నేపథ్యం

అనుసంధానాన్ని పెంపొందించడం మరియు సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రైల్వే ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. బుగ్గనపల్లె సిమెంట్ నగర్ మరియు పాణ్యం స్టేషన్ల మధ్య రైలు మార్గాన్ని రెట్టింపు చేయడం, రాయలసీమ మరియు అమరావతి మధ్య అనుసంధానాన్ని పెంచడం మరియు న్యూ వెస్ట్ బ్లాక్ హట్ క్యాబిన్ మరియు విజయవాడ స్టేషన్ల మధ్య మూడవ రైలు మార్గాన్ని నిర్మించడం ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి.

ప్రధానమంత్రి 6 జాతీయ రహదారి ప్రాజెక్టులకు, ఒక రైల్వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులలో జాతీయ రహదారులలోని వివిధ విభాగాల విస్తరణబీ ఎలివేటెడ్ కారిడార్, హాఫ్ క్లోవర్ లీఫ్ మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కనెక్టివిటీని, అంతర్–రాష్ట్ర ప్రయాణాన్ని మెరుగుపరుస్తాయి, రద్దీని తగ్గిస్తాయి మరియు మొత్తం లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుంతకల్ వెస్ట్ మరియు మల్లప్ప గేట్ స్టేషన్ల మధ్య రైల్ ఓవర్ రైల్ నిర్మాణం సరకు రవాణా రైళ్లను బై పాస్ మార్గం ద్వారా మళ్లించడం మరియు గుంతకల్ జంక్షన్ వద్ద రద్దీని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది .

## న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి శ్రీధర్ బాబు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

న్యాయవాదుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం నాడు లక్డీకాపూల్ లోని ఓ హోటల్ లో జరిగిన అడ్వొకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ రజతోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాయవాదుల భద్రత కోసం ఇటీవలే ‘ప్రొటెక్షన్ యాక్టు’ను చట్టం చేసామని శ్రీధర్ బాబు వెల్లడించారు. త్వరలోనే దానిని అమలులోకి తెస్తామని చెప్పారు. న్యాయవాదుల సంక్షేమం కోసం అదనంగా మరో రూ.100 కోట్లు కేటాయించే విషయమై న్యాయశాఖను కూడా నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డిని కోరతామని ఆయన భరోసా ఇచ్చారు. వెయ్యి కోట్ల డిపాజిట్లతో న్యాయవాదుల సొసైటీ ఆర్థికంగా తమ ప్రభత్వం కంటే బలంగా ఉందని ఆయన చమత్కరించారు. అనారోగ్యం పాలైన వారికి, చనిపోయిన లాయర్ల కుటుంబాలకు సొసైటీ అండగా నిలుస్తుండటాన్ని శ్రీధర్ బాబు ప్రశంసించారు. తాను కొన్ని అనివార్య పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందని లేకపోతే హైకోర్టులో అడ్వొకేట్ గా ప్రాక్టీసు చేస్తుండేవాడినని అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో లా పూర్తి చేసిన తర్వాత అక్కడి తీస్ హజారీ కోర్టుల్లో కొన్నాళ్లు, ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో మూడేళ్లు ప్రాక్టీసు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సహచర ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్ (అంబర్ పేట), జి.మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర)లతో కలిసి న్యాయవాదుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నం. 28 కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరిస్తామని తెలిపారు. అంతకు ముందు ఆయన ఎమ్మెల్యేలతో కలిసి సొసైటీ సిల్వర్ జూబ్లీ సావనీర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక సభ్యులు సునీల్ గాను, అధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. సీనియర్ అడ్వొకేట్లు, బార్ అసోసియన్ల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## జలమండలిలో 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి



జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులకు ఆహ్వానం

### నేడు హైదరాబాద్ జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి షెడ్యూల్ వివరాలు

మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

నేడు ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో సన్న బియ్యం పంపిణీ పై సివిల్ సప్లై అధికారుల తో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం..మధ్యాహ్నం 12:30 గంటలకు ఆదర్శబస్తి ,హిమాయత్ నగర్ లో చౌక ధరల దుకాణం నంబర్ 602 లో సన్న బియ్యం పంపిణీ నీ పరిశీలిస్తారు..అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు నారాయణ గూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేస్తారు.